ప్రజాశక్తి
బుధవారం 30 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :పోలీసు అమర వీరుల వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య పోలీసు త్యాగాలపై విద్యార్థులకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎటువంటి సమస్య, విపత్కర పరిస్థితులు వచ్చినా మొదట గుర్తు వచ్చేది పోలీసే అన్నారు. పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నదన్నారు. ప్రతి నిత్యం సమసమాజం కోసం, ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమించే పోలీసుల త్యాగాలను ఎన్నటికీ మరువరాదన్నారు. నగర డిఎస్‌పి మాట్లాడుతూ యువత ప్రేమ పేరుతో మోసపోవద్దన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వొద్దన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచన చేశారు. ఏఆర్ డిఎస్‌పి మాట్లాడారు. నగర డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి వెంకటేశ్వరరావు,డిటిసి డిఎస్‌పి గిరిధర్, డిటిసి సిఐ నాగేశ్వరమ్మ ఎస్‌బి-2 సిఐ బి.శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఐ వెల్ఫేర్ రాజారావు ఉన్నారు.

జనావాసాలు, పాఠశాలల వద్ద

టపాసుల విక్రయాలు సరికాదు : డివైఎఫ్ఐ

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఇళ్ల మధ్య, పాఠశాలల సమీపంలో తరగతి గదుల మధ్య ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ దుకాణాలు తక్షణమే ఎత్తి వేయాలని డివైఎఫ్ఐ నగర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన టపాసుల అంగళ్లపైనా జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన అంగళ్ళ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడారు. నగర పరిధిలో జనసంచారం ఎక్కువగా ఉండే అనేక ప్రాంతాలలో టపాసులు అంగళ్లు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి విక్రయాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆర్ఎస్ఆర్ పాఠశాల, బివిఎస్ గర్ల్స్ హై స్కూల్ లో ఒక ప్రక్క తరగతులు జరుగుతున్నా వ్యాపారస్తులు టపాసులు అంగళ్లు ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు లైసెన్సులు ఇచ్చారని ప్రశ్నించారు.నగరంలో టాపాసుల అంగళ్ల ఏర్పాటు చేసుకునేందుకు లైసెన్సులు ఒక ప్రాంతంలో తీసుకొని మరొక ప్రాంతంలో అదే లైసెన్స్ తో మరొక షాపును ఏర్పాటు చేస్తున్నారని ఇలా దొంగ లైసెన్సులు సష్టించి వ్యాపారాలు చేస్తున్న వ్యాపారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు వెంకటేష్, సుబ్బరాయుడు, చిన్న,రాజేష్, సురేంద్ర, అశోక్,శ్రీనివాస్,మధు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దీపావళి సందర్భంగా టపాసుల విక్రయానికి అనుమతులు తీసుకున్నవారు ప్రభుత్వ పాఠశాలల ఆవరణంలో తరగతి గదులకు సమీపంలో విక్రయించడం విడ్డూరంగా ఉంది. నగరంలోని ఆర్ఎస్ఆర్ పాఠశాల ఆవరణంలో టపాసుల విక్రయాలు జరిపేందుకు తాత్కాలికంగా దుకాణం ఏర్పాటు చేసి ఉండటాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ గుర్తించింది. పాఠశాల ఆవరణంలో టపాసుల విక్రయాలు నిలిపివేసి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆ పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు తరగతులు జరుగున్న సమయంలో టపాసులు వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు ప్రభుత్వం ఏ విధంగా అనుమతులు ఇస్తుందని ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి చరణ్ నగర నాయకులు విష్ణు,జీవన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో

రైల్వే యూనిట్ పెట్టే వరకూ పోరాడుతాం..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పక్కన ఎం. మోహన్‌రావు

ప్రజాశక్తి-కావలి :కావలి నియోజకవర్గం లోని బిట్రగుంటలోని 1600 ఎకరాలు రైల్వే ఆస్తులను వథా కాకుండా, ఏదొక రైల్వే యూనిట్ ఏర్పాటు చేసేవరకు సిపిఎం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కావలిలో.శివరామసుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో (కావలి రూరల్, జలదంకి, బోగోలు మండలాల) ప్రాంతీయ మహా సభ గడ్డం మాల్యాద్రి, చల్లా నరహరిల అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభలో మూలం రమేష్ ప్రధాన వక్తగా మాట్లాడారు. మహాసభ చేసిన తీర్మానాల ప్రకారం బిట్రగుంటలో రైల్వే ఓవర్ హై బ్రిడ్జి సత్వరమే నిర్మించాలని కోరారు.బిట్రగుంట - కావలి స్టేషన్ ల మధ్య ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్ ల స్థానంలో ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్ బ్రిడ్జిలను సత్వరమే నిర్మించాలన్నారు. బోగోలు మండలంలో చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలని పోరాటంచేస్తామన్నారు. బోగోలు మండలం, జక్కే పల్లి గూడూరు, జలదంకి మండలాల్లోను సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు నిర్మించి ప్రజల దాహర్తిని తీర్చాలని ప్రభుత్వంపై పోరాడుతామని తెలిపారు.నవంబర్ 7,8 తేదీలో ఇందుకూరుపేటలో జరుగనున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ రాక్షస పాలనను వ్యతిరేకించిన రాష్ట్ర ప్రజానీకం వైసీపీని గద్దె దింపి, చంద్రబాబు నాయకత్వం లోని ఎన్.డి.ఎ .ప్రభుత్వానికి 164 స్థానాల్లో బంపర్ మెజారిటీతో గెలిపించా రని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి గద్దెనెక్కిన చంద్రబాబు గెలిచి 100 రోజులు పూర్తయినా ఇప్పటికి ఒక్క పథకం కూడా నెరవేర్చలేదనిన్నారు. దీపావళి కానుకగా 3ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెబుతున్నారన్నారు. ఎంత మంది పిల్లలుంటే అన్ని రు. 1500/-లు ఆడవాళ్ల బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్న ఊసేలేద న్నారు. ఎంత మంది ఆడ పిల్లలుంటే అన్ని రూ. 15వేలు ఖాతాల్లో వేస్తామన్న హామీ అంతేలేదన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ప్రభుత్వం దృష్టిలో ఇప్పట్లో నెరవేర్చేలా కనిపించడం లేదన్నారు. గెలిచిన వెంటనే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, ఇప్పుడేమో దాదాపు 20 వేలకోట్లు వరకు ఛార్జీలు పెంచేందుకు ట్రూ అప్ ఛార్జీల పేరుతో పెంచ బోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెహానా బేగం, పసుపులేటి పెంచలయ్యలు సందేశాలు ఇచ్చారు. ముందుగా బోగోలు ప్రాంత పార్టీ కార్యకలాపాల నివేదికను సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, జలదంకి, కావలి రూరల్ మండలాల పార్టీ కార్యకలాపాల కార్యదర్శి నివేదికను సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రిలు ప్రవేశ పెట్టారు. నివేదికలపై కార్యకర్తల చర్చలు ముగిశాక, కావలి, బోగోలు, జలదంకి మండలాలని కలుపుతూ నూతనంగా ప్రాంతీయ కమిటీని ప్రతిపాదించారు. కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో కన్వీనర్‌గా గడ్డం మాల్యాద్రి, సభ్యులుగా డి. భాస్కర్, కే. మాధవ, అడపాల సురేష్, మనోజ్, ఆహ్వానితులుగా తాళ్లూరు మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, రావి మాల్యాద్రిలు ఎంపికయ్యారు. జిల్లా మహాసభలకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. నరహరి వందన సమర్పణతో మహాసభ ముగిసింది.

గుడ్లూరులో జ్వరాలు విజృంభణ

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులో జ్వరాలు సైర్య విహారం చేస్తున్నాయి. ఎక్కువ శాతం జ్వరాలు చిన్నారులకే రావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. మందులు వాడిన జ్వరాలు తగ్గకపోవడంతో కావలి, కందుకూరు ప్రయివేటు వైద్యశాలలకు తీసుకెళ్లి వైద్యం ఖర్చులకోసం రూ. వేలకు వేలు వైద్యులకు సమర్పించుకోవాల్సి వస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ వైరల్ జరాలతోపాటు టైఫాయిడ్ జ్వరాలు వస్తున్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దోమలు బాగా పెరిగడంతో జ్వరాలు విజృంభించడానికి కారణమైందని గ్రామస్తులు తెలిపారు. తాగునీరు కలుషితం కావడంతో పసికర్లు కూడా వస్తున్నట్లు గిరిజన కాలనీకి చెందిన కోట్లు రామచంద్రయ్య తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి జ్వరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

3న భ.ని.కా సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు : నవంబరు 3న భవన నిర్మాణ కార్మిక సంఘం ఒక్కరోజు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. మంగళవారం స్థానిక దామవరపు చిన్నమ్మ భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నాయకులు యకులు ఆర్ శ్రీనివాసులు , భవన నిర్మాణం నగర కార్యదర్శి ఆవుల. పెంచలయ్య,భవన నిర్మాణం నగర అధ్యక్షులు అల్లాడి. గోపాల్ భవన నిర్మాణం జిల్లా కార్యదర్శి సిఐటియు నగర కార్యదర్శి నాగేశ్వరరావు,నగర ఆఫీస్ బేరర్స్ ఎం.చిరంజీవి, ఎస్‌కె.షమీవుల్లా సంపూర్ణమ్మ నగర కమిటీ సభ్యులు పి.మల్లికార్జున,కార్తీక్ కష్ణ,పుట్టా శ్రీనివాసులు మేస్త్రీలు ఎన్.శ్రీనివాసులు వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన

రైతులకు న్యాయం చేయండి : ఇంటూరి

ప్రకాశం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంటూరి నాగేశ్వరరావు పలు సమస్యలను ఆ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. కందుకూరు నియోజకవర్గం లో జరుగుతున్న నూతన హైవే 167బి కు ప్రభుత్వం భూ సేకరణ చేశారన్నారు. పట్టణానికి దగ్గరగా భూములు కలిగిన ఉన్న రైతులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎకరాకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించారని, అక్కడ బహిరంగ మార్కెట్లో భూమి విలువ సుమారు 75 లక్షలుగా ఉంద న్నారు. దీనివలన భూమి కోల్పోయిన రైతులు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారన్నారు. విచారణ జరిపి భూ సేకరణ విషయంలో, భూమి కోల్పోయిన రైతులకు నష్టం జరగకుండా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

టపాసుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు : దీపావళి పండగ సందర్భంగా ప్రభుత్వం లైసెన్స్ పొంది నిర్ధారించిన ప్రదేశాలలోనే బాణ సంచా అమ్మకాలు చేసేవారు తగిన నిబంధనలు పాటించాలని పట్టణ ఎస్ఐ సాంబశివయ్య సూచించారు. కందుకూరు టౌన్ లో ప్రభుత్వంమూడు ు రోజులపాటు తగిన లైసెన్స్ పొందిన వారికి సంబంధించి బాణ సంచా అమ్మకాలు స్థానిక బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో అమ్మకాలు చేసుకోవాలన్నారు. విక్రయ ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ వి. సాంబశివయ్య హెచ్చరించారు.

గుడ్లూరు : గుడ్లూరులో లైసెన్స్ లేకుండా నిర్వహించే బాణ సంచ దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్రావు మంగళవారం హెచ్చరించారు. మంగళవారం నుంచి మూడు రోజులు పాటు లైసెన్సులు మంజూరు చేసినట్లుతెలిపారు. టపాసులు దుకాణాలు వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా విక్రయిస్తే చర్యలు ఉంటాయన్నారు.

దుకాణదారులకు ప్రత్యామ్నాయం చూపించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

17వ డివిజన్ పరిధిలో వడ్డీ పాలెం దగ్గర రోడ్డు పక్కన చిరు వ్యాపారస్తులు జీవనం సాగిస్తుంటే ఇరిగేషన్ అధికారులు వచ్చి వెంటనే తొలగించాలి లేకపోతే మేము తీసేస్తాము అని పేర్కొనడం సరికాదని, వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించి తొలగించాలని స్థానిక సిపిఎం నాయకులు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను కలిసి సమస్యను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారుసిపిఎం నాయకులు మాట్లాడుతూ చిరువ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి నారాయణ స్పందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెరకుమార్ , సతీష్ ,17 డివిజన్ శాఖ కార్యదర్శి , ఎస్‌కె. నజీర్ , శాఖ సభ్యులు బి. ప్రసాద్, ఎం.మధు, కె.పెంచలయ్య,కె. మోషే , ఎన్. పెంచలయ్య , వాటం భేటీ మణి బాధితులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు సమస్యను వివరిస్తున్న నాయకులు

శాంతియుతంగా సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-కందుకూరు :ఉలవపాడు మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కందుకూరు సిఐ కె వెంకటేశ్వరరావు అన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు.ఉలవపాడు ఎస్సై అంకమ్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో ఎపి హేతువాద సంఘ మహా సభల గోడ పత్రాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది .. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో నవంబర్ 9-10 తేదీలలో జరగనున్న ఎపి హేతువాద సంఘ మహాసభలను నెల్లూరు జిల్లాలోని మేధావులు, ఆలోచనాపరులు, విద్యార్థులు, మహిళలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పసుపులేటి పాపారావు మాట్లాడారు. హేతువాద సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు యం. కె. బేగ్, నేచర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దారి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని నరసాపురంలో సర్వేనెంబర్ 98 .95 లోని పొలాలకు వెళ్లే దారి లో దాసరి వెంకటరమణ కందకాలు తీసి రైతులను వారి వారి పొలాలకు వెళ్లే దారిలో పోనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తహశీల్దార్ జి స్వర్ణకు, గుడ్లూరు ఎస్ఐ వెంకట్రావుకు ఫిర్యాదులు వెళ్లాయి. నరసాపురం గ్రామా నికి చెందిన పూసల పాలయ్య .కోచర్ల మస్తాను చిట్టేల చిన మస్తను. పి. పోలయ్య.ఏడవల్లి హజరత్ .ఎడవల్లి గోవింద తదితరులు ఫిర్యాదు చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పంటల బీమాపై అవగాహన

వలేటివారిపాలెం మండలంలో..

ప్రజాశక్తి వలేటివారిపాలెం :మండలంలోని శాఖవరం, కొండ సముద్రం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేసిన వరి, మినుము మరియు శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం నగదు చెల్లించి సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు.పంటల వారీగా ఇన్సూరెన్స్ వివరాలు వెల్లడించారు. కొండ సముద్రంలో రైతులతో కలిసి మినుము పంట పొలాలను పరిశీలించి మినుము లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు పి గౌతమి, సురేష్ పశు సంవర్ధక శాఖ సహాయకులు కొండారెడ్డి ఉన్నారు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మోపాడు, మాచవరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ వరిలో నేరుగా విత్తే సాలు వరి పద్ధతిని పాటించడం ద్వారా నారు పెంచే అవసరం లేకుండా వరి పండించుకోవచ్చని తద్వారా కూలీలు , నారు నాటే ఖర్చు తగ్గిచ్చుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అధికారి షేక్ ఖాసిం, రెండు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ. రమణయ్య, సి హెచ్. రోని రేచల్, పశు వైద్య అసిస్టెంట్లు ఎస్. ప్రశాంతి, పి. విజయ మరియు మోపాడు గ్రామ పెద్దలు రావుల రవి, తొకల సుబ్రమణ్యం రైతులు ఉన్నారు.

పక్షవాతం నివారణకు జాగ్రత్తలు పాటించాలి

'అపోలో'లో వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు

పక్షవాతం సోకినప్పుడు ప్రతినిముషం ఎంతో విలువైనదని, ఎంత త్వరగా రోగిని వైద్యుని వద్దకు తీసుకెళ్తే అంత త్వరగా పక్షవాతం నయమవుతుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ బింధు మీనన్, హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ అన్నారు. ప్రపంచ స్ట్రోక్ డేను పురస్కరించుకుని మంగళవారం అపోలో హాస్పిటల్ లో ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురికి ఉచిత పరీక్షలను నిర్వహించారు. స్ట్రోక్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, స్ట్రోక్ వస్తే ఎంత సమయంలోపు వైద్యుని వద్దకు తీసుకెళ్లాలి అనే తదితర అంశాలను డాక్టర్ బింధు మీనన్, ఇతర వైద్యులు వివరించారు. స్ట్రోక్ కు గురైన రోగులకు అపోలో ఆస్పత్రిలో ఎలాంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనే విషయాలను వివరించారు. అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ బింధు మీనన్, డాక్టర్ శ్రీరాం సతీష్ స్ట్రోక్ నివారణ గురించి ప్రసంగించారు. పక్షవాతం పెను ఉత్పాతమన్నారు సమాజంలో అధిక సంఖ్యలో ప్రజలను వికలాంగులుగా మారుస్తున్న అతి పెద్ద సమస్య పక్షవాతం(స్ట్రోక్) అన్నారు. మెదడులో ఉన్నట్టుండి రక్తనాళాలు పూడుకుపోయి, కొంత భాగానికి రక్త సరఫరా నిలిచిపోతే ఆ భాగం చచ్చుబడిపోతుందన్నారు. దాని కారణంగా మనిషి స్ట్రోక్‌కు గురవుతాడన్నారు. బిపి బాగా పెరగడం, ఊపిరి సరిగా తీసుకోకపోవడం, వాంతులు అవుతున్నట్లు ఉండటం ఇవన్నీ పక్షవాతం రావడానికి ముందు కనిపించే సంకేతాలని తెలిపారు. హై బిపి, దూమపానం, మద్యపానం, హై సుగర్ ఉన్నవాళ్లకు స్ట్రోక్ సంభవించే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. నెల్లూరు అపోలో ఆస్పత్రిలో స్ట్రోక్‌కు అత్యాధునికి వైద్య సేవలతో పాటూ, ఆధునికి వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యూరాలజీ వైద్యులు డాక్టర్ రష్మీ, డాక్టర్ శివ శంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అపోలో ఆస్పత్రిలో ..

మెడికవర్‌లో..

మెడికవర్‌లో అవగాహన

నగరంలోని మెడికవర్ వైద్యశాలలో మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్ నివారణ, రోగ నిర్ధారణ అత్యాధునిక చికిత్స విధానాలపై ఆ వైద్యశాల న్యూరో విభాగం వైద్యబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టరు దీక్షింతి నారాయణ్ మాట్లాడుతూ వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా మెడి కవర్ హాస్పిటల్ లో ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'బ్రెయిన్ స్ట్రోక్' అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని ఒక్కసారిగా వికలాంగుడిగా మారుస్తుందన్నారు. కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుందన్నారు.బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తరువాత రక్త నాళాలను తిరిగి తెరవడానికి రెండు చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం చికిత్సా విధానంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న రెండు విధానాలను వివరించారు. పక్షవాతం లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి వెళ్లగలిగి చికిత్సలు పొందితే రోగి యథావిధిగా జీవించగలు గుతారన్నారు. కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ ఏ. వైష్ణవి మాట్లాడుతూ తీవ్రమైన తలనొప్పి రావడం, మైగ్రేన్ నొప్పి, మతిమరుపు, వణుకు రావడం, తూగు రావడం, తిమ్మర్లు మంటలు, మెదడులో కనితులు, కళ్లు తిరగడం, పడకలో ఇబ్బంది, సయాటికా నొప్పులు వంటివి స్ట్రోక్ లక్షణాలు అన్నారు. . న్యూరో సర్జన్ డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ డాక్టర్ ధీరజ్,హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాటాంలడాకె, వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా తమ ఆస్పత్రిలో నవంబరు నెలాఖరి వరకు ' స్ట్రోక్ క్లినిక్'ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్లు సూచించిన వైద్య పరీక్షలలో 50 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ ఇన్సిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్ , పి ఆర్ ఓ చందు వర్మ పాల్గొన్నారు.

నర్సింగ్ అసోసియేషన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఇటీవల జరిగిన ఎపి ప్రభుత్వ స్టాఫ్ నర్సుల సంఘం జిల్లా కమిటీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కార్యవర్గ సభ్యులను ఎపిజిఈఎ సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం ఎపిజిఈఎ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను కలిశారు. నూతనంగా ఏర్పడిన నర్సింగ్ అసోసియేషన్ జిల్లా కమిటీకి మద్దతు ప్రకటించినందుకు ధన్య వాదాలు తెలిపారు. నర్సింగ్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తమకు సలహాలు, సూచనలు ఇస్తూ భరోసాగా నిలిచిన రాష్ట్ర నేతలు చొప్పా రవీంద్రబాబు, వై రమణారెడ్డి, జి. శ్రీనివాసులు రెడ్డిలనకు ప్రత్యేక కత్షతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సుధాకర రెడ్డి జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడారు. ఏపిజిఈఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన నర్సింగ్ అసోసియేషన్ కార్యవర్గానికి అభినందనలు తెకిపారు.

అభినందనలు తెలుపుతున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం, చెమిడిదపాడుకు చెందిన బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణానికి నెల్లూరు కు చెందిన పల్లె సుమలత, ఆమె కుమారుడు సాయి 10,000/రూపాయలు విరాళం అందించారు.ఆ మొత్తం గూగుల్ పే ద్వారా ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హను మంతరావు పంపించారు. వారికి ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పేదలందరికీ టిడ్కో ఇళ్లు

ప్రజాశక్తి-నెల్లూరు:రాష్ట్రంలోని నిరుపేదలందరికీ టిడ్కో ఇళ్లు అందజేస్తామని టిడ్కో విభాగం ఎండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరానికి విచ్చేసిన ఆయనకు జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ మధ్యలో రాష్ట్రంలోని పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చనున్నట్లు ఆయన తెలిపారు. జమీర్, రవి, కష్ణారెడ్డి,లాయర్ శ్రీరామ్, సుందర్ రామిరెడ్డిఉన్నారు.

ఉద్యోగాల పేరిట దందా

అధికార పార్టీ నేత నిర్వాహకం

ప్రజాశక్తి-కందుకూరు : అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడవకముందే టిడిపి నాయకులు ఒప్పంద ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు, యానిమేటర్ల నియామకాల పేరిట వసూళ్ల దందా ప్రారంభించారు. నియోజ కవర్గంలో అతిపెద్ద రెండు గ్రామపంచాయతీల్లో ఒకటైన కరేడులో ఈ భాగోతం నడుస్తోంది. ఉలవపాడు మండలంలోని కరేడు గ్రామపంచాయతీలో ఓటర్ల సంఖ్య సుమారు 11వేలు దాదాపు 23 జనావాసాలు ఉన్న కరేడు పంచాయతీ నోటిఫెడ్ పంచాయతీ. దాదాపు 12 వేల ఎకరాల లో విస్తరించి ఉన్న కరేడు గ్రామ పంచాయతీలో పార్టీలు మారడంలో ఘనాపాటి అయినా ఓ నేత వసూళ్ల పర్వానికి తెర తీశారు.ఆ మధ్య వైసిపిలో ఉన్న ఈ నేత మొన్నటి శాసనసభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందుగా సైకిల్ శిబిరంలో చేరారు. సైకిల్ పార్టీ అధికారంలోకి వచ్చాక కరేడులోని గురుకుల పాఠశాల, గ్రామపంచాయతీలోని ఒప్పంద ఉద్యోగాల తో పాటు యానిమేటర్ల పోస్టులు ఇప్పిస్తానంటూ వసూళ్ల మొదలుపెట్టారు. అప్పు పేరిట ఉద్యోగార్థుల నుంచి రూ. లక్ష నుంచి రూ. 4 లక్షలు వరకు వసూలు చేశారు. గతంలో పెద్ద మొత్తంలో అప్పులు చేసి ఎగనామం పెట్టిన ఈ నేతపై ఇప్పటికే కొందరు రుణార్థులు కోర్టులో దావాలు కూడా వేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేయడం ఈ నేతకు ఇది కొత్త కాదు. వైసిపి ప్రభుత్వ హయాంలోనూ ఈ నేత ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆరుగురు వద్ద లక్షలాది రూపాయలు గుంజి దగా చేశాడు. అప్పట్లో ఈ నేతకు రైల్వే బోర్డులో ఉన్న ఓ ఉన్నతాధికారితో పరిచయం ఉండేది. ఆ అధికారి పేరు చెప్పి రైల్వే గార్డు ,గ్యాంగ్ మెన్, రైల్వే రక్షణ దళం ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి కరేడులోని ఆరుగురు వద్ద నాలుగు నుంచి ఆరు లక్షల రూపాయలు చొప్పు వసూలు చేశారు. ఉద్యోగాలు ఇప్పించకపోగా బాధితులకు ఇప్పటికీ డబ్బులు తిరిగి చెల్లించలేదు.ఈ నేత ఈసారి తనకు అప్పు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తానని కొత్త నాటకానికి తెర తీశారు మరో విశేషమేమిటంటే కరేడు పంచా యతీలో పనిచేస్తున్న ఒక తాత్కాలిక కార్మికుడు ప్రతిరోజు సగం సమయం ఈ నేత ఇంట్లో పనిచేయాలి. పంచాయతీ కార్మికుడు ఈ నేత తన ఇంట్లో పని చేయించుకున్నప్పటికీ అధికారులు కిమ్మనడం లేదు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

14లోపు గ్రామసభలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మకూరు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని పెండింగ్ భూసమస్యలపై నిర్వహిస్తున్న గ్రామసభలు చాలా గ్రామాల్లో పూర్తయ్యాయన్నారు. ఇంకా పెండింగ్‌లోని గ్రామాల్లో కూడా సభలు పూర్తి చేయాలన్నారు. ఏ గ్రామంలో గ్రామసభ పూర్తయిన వెంటనే ఆ గ్రామసభలో వచ్చిన అర్జీల పరిష్కారంపై తహశీల్దార్లు, సర్వేయర్లు ప్రత్యేక దృష్టి పెట్టి వేగంగా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 14లోగా అన్ని గ్రామాల్లో గ్రామసభలను పూర్తిచేసి, 30వ తేదీలోగా ఏ ఒక్క సమస్య పెండింగ్‌లో ఉండకుండా పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. తహశీల్దార్లు మ్యుటేషన్లు, చుక్కల భూముల సమస్య పరిష్కారం, రీసర్వే ఫ్రీహోల్డ్ రీ వెరిఫికేషన్ మొదలైన అంశాలను అజెండాగా తయారుచేసుకుని పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సర్వే అధికారి వై. నాగశేఖర్, ఆత్మకూరు ఆర్డీఓ పావని, నెల్లూరు ఆర్డీఓ అనూష, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

స్లాబు పెచ్చులూడిన దృశ్యం

శిథిలావస్థలో గ్రంథాలయం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామ పరిధిలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఈ గ్రంథాలయానికి నిరంతరం కస్తూర్బాగాంధీ, మోడల్ పాఠశాల, నిరుద్యోగ యువత, సీనియర్ సిటిజన్స్ ఇతర పాఠశాల విద్యార్థులు, విశ్రాంతి ఉద్యోగులు తదితరులు నిరంతరం వస్తూ ఉంటారు. ఇక్కడ ఉండే గ్రంథాలయంలో మరో శాఖలో పశు వైద్యశాల ఏర్పాటు చేసినట్టు, కావున ఆ వైద్యశాలను భవనానికి కేటాయించి, లేక వేరేచోటుకు మార్చడం చేసి, శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని బాగు చేయడం లేక నూతన భవనాన్ని నిర్మించడం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిసార్ అహ్మద్ గ్రంథాలయాన్ని సందర్శించి తెలియజేశారు. అలా చేయని పరిస్థితిలో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారి వ్యాఖ్యానించారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలోని తోటల చెరువుపల్లి, జి.కొండారెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచక్షణ రహితంగా రసాయనిక పురుగు మందులు, తెగుళ్ళ మందులు వాడటం వల్ల ఆయా వ్యాధులు కలగజేసే జీవులు వ్యాధి నిరోధకతను పెంచుకొని రసాయన మందులకు కూడా లొంగకుండా పంటలకు నష్టం కలుగుతున్నట్లు తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో సస్యరక్షణకు జీవ నియంత్రణ పద్ధతులను అవలంభించాలని తెలిపారు. అందుకోసం వరి పంటలో తెగుళ్ళ నివారణ కోసం సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశనిని 10 గ్రాములు ఒక కేజీ వరి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. అలాగే నాటుకునే ముందు వరి నారును సుడోమోనాస్ ద్రావణంలో 30నిమిషాలు ఉంచి వేర్లకు పట్టిస్తే వేరుకుళ్ళు, కాండం కుళ్ళు తెగుళ్లను సమర్థవంతంగా నిర్మూలించవచ్చని తెలిపారు. మరొక జీవ శిలీంద్ర నాశని ట్రైకోడెర్మా విరిడి పొడి మందును మూడు గ్రాములు ఒక కేజీ అపరాల విత్తనానికి కలిపి విత్తుకోవాలని తెలిపారు. అలాగే అపరాలలో వచ్చే వేరు కుళ్ళు తెగులు, నిర్మూలనకు 2కిలోల ట్రైకోడెర్మా పొడిని 4 కిలోల వేప చెక్కతో కలిపి 100 కిలోల పశువుల ఎరువులో 10 నుంచి 15 రోజులు వద్ది చేసుకొని పొలంలో చివరి దుక్కిలో చల్లుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, శ్రీకాంత్, హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చేజర్ల : వరి నారును సకాలంలో పోసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశిధర్ అన్నారు. మంగళవారం మండలంలోని యనమదల, చిత్తలూరు రైతు సేవాకేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎన్ఎం 1638, ఆర్ఎన్ఆర్15048 విత్తనాలను నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 లోపు నారు పోసుకోవాలన్నారు. 25 రోజులైన తర్వాత నాటుకోవాలన్నారు. యనమదల భూసార పరీక్ష పత్రాలు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎఇఒ సుజాత, విఎఎలు మాధరి, హాసన్, రైతులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-దగదర్తి : అటవీ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం అందరంతో ఎస్ఐ జంపానికుమార్ స్థావరాపై మంగళవారం మెరుపు దాడి చేశారు. సంఘటనా స్థలంలో ముగ్గురు వ్యక్తులను అదుపు తీసుకొని వారి నుంచి 51వేల 330 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దగదర్తి, బోగోలు మండలాల బార్డర్ అయిన కామినేనిపాలెం, నాగలవరం అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్నారని తెలవడంతో దాడులు చేపట్టామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

1బి అడంగల్ వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి- ఆత్మకూరు అర్బన్

ఉదయగిరి మండలంలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామ 9మంది రైతుల భూములకు 1బి అడంగల్ ఇప్పించి న్యాయం చేయాలని మంగళవారం ఉదయగిరి రైతుసంఘం నాయకులు కాకు వెంకయ్య, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.యస్దాని ఆత్మకూరు ఆర్డీఓ పావనిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఉదయగిరి మండలం బనగానపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామ రైతులకు పెద్ద ఎత్తున భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో నిరుపేదలైన ముస్లిం మైనారిటీలకు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి పట్టాలు ఇచ్చారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు చెట్టు, పుట్ట, కొట్టుకొని ఆ రైతులు భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారని తెలిపారు. అదే జీవనాధారంగా జీవనం సాగిస్తూ ఉన్నారన్నారు. వర్షాలు లేక, కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో తమ భూములకు బ్యాంకు రుణాలు కూడా అందక దిక్కుతోచని పరిస్థితిలో కాలం గడుపుతున్నారని తెలిపారు. మధ్యకాలంలో కొందరు తహశీల్దార్లు, కొందరు పెత్తందారులు తోడై ఆ భూమిని కబ్జా చేసి ఇతరుల పేర్లు నమోదు చేసుకునే దురుద్దేశ్యపు ఆలోచన ముందుకొచ్చి నిరుపేదలైన ముస్లిం మైనారిటీలు దాదాపు పదిమంది భూముల పట్టాలను ఆన్‌లైన్ ఖాతాలు పెట్టి 1బి అడంగల్ రాకుండా చేయడం చాలా దురదృష్టకరమన్నారు. ఆవాజ్ కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.యస్దాని మాట్లాడుతూ బిజ్జంపల్లి గ్రామంలో భూ పోరాటంలో భాగంగా 60మంది అర్హులైన పేద ముస్లింలకు 2003లో పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. భూములు తీసుకున్న పేదలందరూ భూముల సాగు చేసుకుంటూ ఉన్నారన్నారు. ఇటీవల కొందరు భూస్వాములు ఆ భూముల మీద కన్నేశారని తెలిపారు. వాటిని ఎలాగైనా కబ్జా చేసుకోవాలనే దురుద్దేశంతో 13మంది రైతుల భూములను వాటికి దొంగ పట్టాలు సృష్టిస్తున్నారన్నారు. ఉదయగిరి తహశీల్దార్‌కు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినా ఆమె పట్టించుకోలేదని తెలిపారు. అధికార పార్టీకి కొమ్ము కాయొద్దని తాము కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి చర్యల వల్ల అనేకమంది పేదలు పోతారన్నారు. పేదలకు అధికారులు కొండంత అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. మైనారిటీలకు న్యాయం జరిగే వరకూ ఆవాజ్ కమిటీ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. వారివెంట ఉదయగిరి మండల కార్యదర్శి నాయబ్ రసూల్, సిపిఎం శాఖ సభ్యుడు చిన్న ఫరీద్ పాల్గొన్నారు.

ఆర్డీఓ పావనికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న మేనేజర్ దర్శన్‌కుమార్

'పిఎన్‌బి' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అల్లూరు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ శాఖను అల్లూరులో ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ బి దర్శన్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది భాష, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-మర్రిపాడు

ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నిందుతుడిని పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో రెండు ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితుడు ఇస్కపల్లి గ్రామానికి చెందిన బత్తల నవీన్‌ను గంగుంట కూడలి వద్ద ఎస్ఐ కె.శ్రీనివాసరావు సిబ్బందితో కలసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి రూ.లక్షా50వేలు విలువగల రెండు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై గతంలో నాలుగు కేసులు ఉన్నాయి. కేసును త్వరగా చేదించి నిందితుడిని అరెస్ట్ చేసి చోరీకి గురైన మోటార్ బైక్‌లను రికవరీ చేయడంతో జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవా సంస్థ సభ్యులైన కె.శ్రీనివాసరావు - ఎన్‌సి లలిత దంపతులు మంగళవారం వారి కుమారుడైన జైసాయిరాం భవన్ పేరుపై బుడంగుంట గిరిజనులకు సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా చికెన్ బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కె.శ్రీనివాసులు -ఎన్‌సి లలిత దంపతులు వారి కుమారుడు చనిపోయి కొన్ని సంవత్సరాలు గడిచినా, చనిపోయిన 29వ తేదీని పురస్కరించుకొని ప్రతినెలా 29వ తేదీన అనాథాశ్రమాల్లో, నిరుపేదలు ఉన్న ప్రదేశాలలో అన్నదానాలు నిర్వహిస్తూ తమ కుమారుడిపై వారికి ఉన్న ప్రేమను చాటుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా వారికి సంయుక్త సేవాసంస్థ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

వయో వృద్ధులను సంరక్షిద్దాం..

ప్రజాశక్తి-జలదంకి

సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాద్యత అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కోరారు. మంగళవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వయో వృద్ధులను గౌరవించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా రూ.5వేలు జరిమానా విదిస్తారని తెలిపారు. నిరాదరణకు గురైన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు.

బార్ కౌన్సిల్ సెక్రటరీని కలిసిన ఇస్కల సాయిప్రసాద్

ప్రజాశక్తి-కావలి

హైకోర్టు బార్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్.పద్మలతను జిల్లా ఎస్‌సి అండ్ ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ సోమవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ సెక్రటరీతో మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంపులు అన్ని బార్ అసోసియేషన్లకు త్వరితగతిన సరఫరా చేసి, కొరత లేకుండా చూడాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రక్తదానం చేసి 82మంది ప్రాణదాతలుగా మారిన వారికి సిఐ వెంకట్రావు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను సిఐ వెంకట్రావు ప్రారంభించి మాట్లాడారు. నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్‌పి కె.కృష్ణకాంత్ కావలి డి.ఎస్.పి. పి.శ్రీధర్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో రక్తదాన శిబిరం నిర్వహించామని తెలిపారు. పోలీస్ సిబ్బంది పోలీస్ శ్రేయోభిలాషుల సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరిలో మొదటిసారిగా నిర్వహించినట్లు తెలిపారు. రక్తదాన శిబిరానికి సహకరించిన రక్తదాతలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. సమయాభావం కారణంగా పలువురికి తెలియపరచలేక పోయామని భవిష్యత్తులో జరిగే ప్రజాసేవ కార్యక్రమాల్లో అందరిని భాగస్వామ్యం చేస్తామన్నారు. అనంతరం ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ ప్రతి మూడునెలకు ఒకసారి రక్తదానం చేస్తే ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం స్థానిక సినిమాహాల్లో విద్యార్థుల్లో యువకుల్లో పోలీసుల స్ఫూర్తి నింపేందుకు తెలుగు చలనచిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నోవా సిబ్బందిని, సిఐను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పురం ఎస్ఐ శివ కృష్ణారెడ్డి, వరికుంటపాడు ఎస్ఐ రఘునాథ్, దుత్తలూరు ఎస్ఐ ఆదిలక్ష్మి, నోవా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పలువురు రాజకీయ పార్టీ కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

అమరవీరులను స్మరించుకుందాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శాంతిభద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించి అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని సిఐ గంగాధర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు మండల స్థాయిలో చిత్రలేఖనం, వ్యాసరచన వక్తృత్వ పోటీలను ఆత్మకూరు సిఐ గంగాధర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ గంగాధర్ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్నా మంటే పోలీసులు రాత్రులు మేలుకొని సేవలు అందిస్తున్నారని, గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోలీసుల పర్యవేక్షణ, రాష్ట్ర బార్డర్లో సెక్యూరిటీ, దేశ సరిహద్దుల్లో మిలటరీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలు నిర్విరామంగా సేవలు అందిస్తు న్నారని అందుకే ప్రజలు ప్రశాంతంగా ఉంటున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే ఎవరు తప్పించుకోలేరని మన సెల్ ద్వారా పంపించే ప్రతి సందేశం ఫోటో, వీడియో క్లిప్పింగ్ సర్వర్‌లో నిక్షిప్తమై ఉంటాయని మన సెల్‌లో డిలీట్ చేసి సేఫ్ సైడ్‌లో ఉన్నానని అనుకోవడమే పొరపాటని, మన మొబైల్ మన గురించి పూర్తి సమాచారాన్ని ఇస్తుందని ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు సొంత ఫోన్ వాడకపోవడమే మంచిదని సెల్‌ఫోన్ వినియోగం నాలెడ్జ్ పెంచుకోడానికి ఉపయోగపడే విధంగా వాడుకోవాలని, నేరాలకు రుజువులుగా సెల్‌ఫోను నిలవకూడదని తెలిపారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులతో సిఐ గంగాధర్

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి-కావలి

దీపా వళి పండుగ ను ఆనం దంగా, ఆరోగ్యంగా జరుపు కోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలియజేశారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యం పర్యావరణం రెండింటికీ హానికరమ న్నారు. టపాకాయల నుండి వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరితిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తా యన్నారు. కావున మన ఆరోగ్యం - మన పర్యావరణం చేతుల్లోనే ఉందని, వాటిని రక్షించు కోవడానికి తక్కువ హాని కలిగించే "గ్రీన్ క్రాకర్స్" ఉపయోగించాలని, సాధారణ టపాకాయల కంటే "గ్రీన్ క్రాకర్స్"లో కాలుష్యకారకాలు 30శాతం తక్కువ అని తెలిపారు. ఈ గ్రీన్ క్రాకర్స్‌ను గుర్తించడానికి ప్యాకెట్‌పై "గ్రీన్ ఫైర్ వర్క్స్", నీరి (నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) అని రాసి ఉంటుందని, అదేవిధంగా రసాయన వివరాలు ఉంటాయని తెలియజేశారు. చివరగా ప్లాస్టిక్, దీపాలకు బదులుగా మట్టి ప్రమిదాలలో దీపాలు వెలిగించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు విన్నవించారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి చేటు

ప్రజాశక్తి-కావలి

కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం కేంద్ర, రాష్ట్రాల, స్థానిక సంస్థల అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కుట్ర పన్నుతోందని, అది ప్రజాస్వామ్యానికి చేటు తెస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కావలిలో జరిగిన సిపిఎం కావలి, బోగోలు, జలదంకి మండలాల ప్రాంతీయ కమిటీ మహాసభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అధ్యక్ష తరహా పరిపాలన పెట్టాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో 1962 -85 సంవత్సరాల మధ్య జమిలి ఎన్నికలే జరిగాయని తెలిపారు. ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీని పెట్టి, మూడింట, రెండువంతుల మెజారిటీతో గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రిగా ఉన్నపుడు, శస్త్రచికిత్స కోసం అమెరికాకు పోయిన సందర్భంలో అప్పటి రాష్ట్ర గవర్నర్ రామ్‌లాల్ సహాయంతో, కాంగ్రెస్ కుట్రతో రామారావు స్థానంలో " నాదెండ్ల భాస్కర్ రావు ముఖ్యమంత్రిగా పెట్టారని గుర్తు చేశారు. అప్పట్లో రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ లన్ని ఒక్కటై, "ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటం చేసి, మళ్ళీ ఎన్.టి. రామారావును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆగత్యం పట్టిందన్నారు. అలాగే కేరళలో కూడా సంక్షోభం వచ్చిందన్నారు. ప్రస్తుతం కూడా బిజెపియేతర ప్రతిపక్ష పార్టీలన్ని జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తుంటే, టిడిపి నాయకుడైన చంద్రబాబు, అతనికి వ్యతిరేకుడైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి మాత్రం మోడీకి తాళం కొడుతున్నారని విమర్శించారు. ఒక్కసారి గానీ జమిలి ఎన్నికలు జరిగితే, అధ్యక్ష తరహా పరిపాలన వచ్చేస్తుందని, ఆలా జరిగి సంక్షోభం వస్తే, మళ్ళీ ఎన్నికలు జరిగేవరకు ప్రజా స్వామ్యానికి ప్రమాదం ఉందని తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాజేసేందుకు, మోడీ ప్రభుత్వం చట్టం తెచ్చి, తద్వారా ముస్లిముల ఆస్తులను కాజేసేందుకే కుట్రలు చేస్తూ, కొత్త చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు గత జగన్ ప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వకుండా, సర్పంచ్‌లను, పంచాయతీలను ఇబ్బంది పెట్టి, వాటిని పక్కదారి పట్టించారని తెలిపారు. ఇవన్నీ చెప్పి తాము గెలిస్తే పంచాయతీలకు గ్రాంట్లిస్తామని చెప్పి, గెలిచిన తర్వాత చంద్రబాబు నాయుడు 100 రోజులు దాటినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని మూలం రమేష్ తెలిపారు. ప్రెస్‌మీట్‌లో ఆయనతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య పాల్గొన్నారు.

మాటాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

లైబ్రరీకి స్థలం మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కావలి

ప్రభుత్వ శాఖ గ్రంథాలయానికి స్థలాన్ని మంజూరు చేయాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండా రెడ్డి మంగళవారం కావలి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వంశీకృష్ణకు విజ్ఞాపన పత్రం అందించారు. పూర్వం నుండి కావలి ప్రభుత్వ శాఖ గ్రంథాలయానికి భవనం లేక అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నడుపుతున్నారని తెలిపారు. తరచుగా గ్రంథాలయ భవన యజమానులు ఖాళీ చేయించడం ద్వారా వివిధ ప్రాంతాలకు గ్రంథాలయం మారుతూ ఉందన్నా రు. ప్రస్తుతం వెంగళరావు నగర్లో అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రంథాలయ భవనాన్ని నిర్మించడానికి ముందుగా స్థలాన్ని మంజూరు చేయాలని కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణను ఆయన ఛాంబర్‌లో కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. చదువరులు, విద్యార్థులున్నారు.

మురుగుమయంగా ఆటస్థలం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సంబంధించిన ఆటస్థలం మురుగునీరు చేరి, పెద్దపెద్ద చెట్ల గుంపులతో, విష సర్పాలు కొలువుతీరే నివాస ప్రదేశంగా మారింది. ఆ దారిన హైస్కూల్‌కు వెళ్లే పిల్లలు, ఆ గ్రౌండ్ చుట్టుపక్కల నివాసం ఉండే గిరిజన కుటుంబాలు, చేనేత కార్మికుల కుటుంబాల వారు, ఉర్దూ పాఠశాల, అదే దారిలో ఆనుమసముద్రం గ్రామానికి వెళ్లేవారు, రాత్రి సమయంలో ఏదైనా అవసర నిమిత్తం బాలుర బిసి హాస్టల్ లోని పిల్లలు బస్టాండ్‌కు వెళ్లాలంటే ఇద్దరు ముగ్గురు పిల్లలు కలిసి బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన శోచనీయమైన దుస్థితి నెలకొంది. అదేవిధంగా పాచి మురుగునీటి వల్ల, స్కూల్‌కు వెళ్లే వ్యాధుల బారినపడే అవకాశం ఉందని, కావున ఈ విషయాన్ని గమనించి ఆ మురుగు నీటిని, ఆ చెట్లను తొలగించి సత్వరమే స్కూలుకు వెళ్లే దారిలో ఉన్న ఆటస్థలాన్ని బాగు చేసి, చుట్టూ ప్రహరీ నిర్మించి అక్కడ నివాసితులకు, స్కూలుకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అపాయం కలగకుండా చూడాలని కోరారు.

అపార్ నమోదుకు విద్యార్థుల అవస్థలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంతో విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన అపార్ నమోదుపై శకునాలపల్లి సచివాలయం ఆధార్ కేంద్రం వద్ద పోటెత్తిన జనాలతో విద్యార్థులు వారి తల్లి తండ్రులతో పాటు సిబ్బందికి అవస్థలు తప్పలేదు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటీవల స్కూలు పిల్లలకు ఆపార్‌కార్డు నమోదుతో ఆధార్‌లోని తప్పులను సవరించు కొని రావాలని ప్రధానోపాధ్యాయులు సూచించడంతో చుట్టుపక్కల మూడు మండలంలలో ఎక్కడ ఆధార్ కేంద్రాలు ఉన్న పనులను చేయకపోవడంతో అందరూ శకునాలపల్లి సచివాలయం కేంద్రానికి విద్యార్థు తల్లిదండ్రులు పోటెత్తడంతో సరిపడా సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సిబ్బంది కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసిస్టెంట్లుగా ఇతర సిబ్బంది నియమించాలని కోరుతున్నారు. ఉదయగిరి, దుత్తలూరు, సీతారాంపురం మండలాల్లోని సచివాలయాల్లో ఆధార్ కేంద్రం ఉన్న కానీ చేసే ఆపరేటర్లు పోస్టులు ఖాళీగా మొన్న జరిగిన బదిలీలలో ఆధార్ కేంద్రం నుంచి తప్పించుకోవాలని సిబ్బంది పక్క కేంద్రాలకు వెళ్లిపోవడంతో మరింత అవస్థలు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఎదురైందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతి అధికారులు మండల అభివృద్ధి అధికారి స్పందించి సిబ్బందికి విద్యార్థులకు అవస్థలు లేకుండా సిబ్బందిని ఏర్పాటుచేసి అన్ని ఆధార్ కేంద్రాలను పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

అపార్ నమోదుకు అవస్థలు పడుతున్న విద్యార్థులు

షెడ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : విజయవాడ డివిజన్ పరిధి లోని బిట్రగుంటలో ఉన్న విశాలమైన 700 ఎకరాల్లో ఆర్ఒహెచ్ లేదని పిఒహెచ్ లాంటి రైల్వే పరిశ్రమలు ఏర్పాటు అనువుగా ఉంటుందని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోగోలు బజార్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ గత 40యేళ్ల నుండి బిట్రగుంటలో ఉన్న లోకోషెడ్‌ను తొలగించారని తెలిపారు. అప్పటి నుంచి రైల్వే అభివృద్ధి కోసం ఏదో ఒక రైల్వే పరిశ్రమ ఏర్పాటు చేయాలని, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రధానమైన డిమాండ్ అని, ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రైల్వే అధికారులు, జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రత్యేక చొరవ తీసుకొని రొటీన్ ఓవర్ హాలింగ్ బిట్రగుంటలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేరే ప్రాంతాలకు తరలి పోకుండా జిల్లాకు పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు దాసరి సునీల్, ఎకె మైకేల్ రాజ్, షేక్ అహ్మద్ భాష సాదిఖ్ బబ్లు, నిజాముద్దీన్, కృష్ణ, సుభాని, జహీర్, బత్తుల రవిచంద్ర, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మహారజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : ఒంగోలు

H.M.O.P.No.25/2024

Between :
అన్నపురెడ్డి ప్రసన్న కుమార్ - పిటిషనర్
మరియు
అన్నపురెడ్డి యమున - రెస్పాండెంట్

టు,
అన్నపురెడ్డి యమున, భర్త **ప్రసన్న కుమార్,**
వయస్సు 29 సం॥లు, హిందు, గృహిణి,
దామరమడుగు, బుచ్చిరెడ్డిపాళెం మండలం,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

నోటీసు

పై నెంబరు పిటిషన్‌లో కోర్టు వారు నీకు నోటీసు పంపుగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు. కావున కోర్టు వారు నోటీసు నిమిత్తం **తే06-11-2024**దికి వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గానీ లేదా నీ ఏజెంట్ ద్వారా హాజరై సంజాయిషీ తెలుపుకోవలెను. లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు.

విఓఎ చేతివాటంపై విచారణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డి పాలెం: మండలంలోని నాగాయగుంట గ్రామానికి చెందిన విఓఎ చేతివాటంపై పొదుపు సంఘాల సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విచారణ అధికారి హరి మాట్లాడుతూ నాగయగుంట పంచాయతీ ఈఓఏగా పనిచేస్తున్న దేశమ్మ స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసే విషయంలో ప్రతిసారి ఒక్కొక్క సభ్యురాలు నుంచి రూ.7500 వసూలు చేసినట్లుగా సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. అంతేకాకుండా బ్యాంక్ లింకేజీ రుణాలు పొదుపు సంఘాలకు మంజూరైనప్పుడు కొంత మొత్తాన్ని తీసుకుంటున్నట్లు పొదుపు సంఘాల సభ్యులు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. పొదుపు సంఘాల సభ్యుల నుంచి వివిధ అర్జీలు స్వీకరించామని వీటన్నిటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో సిసి హరి పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని దంపూరు గ్రామంలో జరిగిన గ్రామ సభలో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. రైతులకు రీసర్వేలు ఎక్కడైనా అవకతవక లుంటే వాటిని సరిచేసి పరిష్కరిస్తా మన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గ్రామ సభ నిర్వహించడం జరిగిందని భూముల రి సర్వే ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు :జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం బిటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యార్థులు మూడు రోజుల వర్క్ షాప్ ఆన్ ఐఓటి విత్ హ్యూమన్ఆయిడ్ రోబో అనే వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఆయన ప్రతిభను జేఎన్టీయూ పులివెందులలో చూపించారు. జేఎన్టీయూ పులివెందులలో నిర్వహించినటువంటి యంత్రాటూకే 24 వర్క్ షాప్లో కె. రాజా ఓ. ప్రతాప్ లు సంయుక్తంగా మెకానికల్ ఇంజినీరింగ్‌కు చెందిన విద్యార్థులు వారి ప్రతిభను సాంకేతిక పరిణామాలను పొందుపరిచి వారి తెలివితేటలు వర్క్ షాప్ లో ప్రదర్శించి మొదటి, రెండవ బహుమతి తీసుకున్నారు. ఇందులో మొదటి సంవత్సరం డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జ్ వై మురళీకృష్ణ, విద్యార్థులను అభినందించారు వారి క్లాస్ ఇన్‌ఛార్జ్ జి నీలిమ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు కోదండ రామయ్య ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు: నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారమ్స్ సెలక్షన్లో కోవూరు పడుగు పాడు స్టావ్ బీడి కాలనీ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న జి. కోదండ రామయ్య మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ ఏడవ తేదీ న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు కోదండ రామయ్య పాల్గొనాల్సి ఉంది. జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన కోవూరు ఉపాధ్యాయులు కోదండ రామయ్యను మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మిత్రులు అభినందించారు.

నారాయణలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగిన ఓ మహిళకు విజయవంతంగా కాన్పు చేసిన ఘనత నారాయణ హాస్పిటల్ వైద్య బృందానికి దక్కిందని ఆ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు బి.హరి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14ఏళ్లుగా120 కిడ్నీ ఆపరేషన్లను విజయవంతం నిర్వహించామన్నారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ తరువాత తండ్రులు కావడం సహజమన్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న మహిళలు గర్భం దాల్చడ మనేది చాలా అరుదుగా జరుగుతుందని తెలిపారు. రాయలసీమ పరిసర జిల్లాల్లో ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. గర్భం దాల్చిన మహిళకు పూర్తి నెలలు నిండే వరకు కాపాడి ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా మాతృత్వాన్ని అందించిన ఘనత నారాయణ హాస్పిటల్ వైద్య బందానికే దక్కిందన్నారు. అనంతరం నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డాక్టరు కొల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాధారణంగా కిడ్నీ వ్యాధితో బాధపడేవారు, క్రియాటిన్ లెవల్స్ ఎక్కువ

మాట్లాడుతున్న డాక్టర్లు

ఉన్నవారు, గర్భం దాల్చడమనేది అసాధ్యమన్నారు. ఈ మహిళ 10 సంవత్సరాల క్రితం కిడ్నీ సమస్యతో సంప్రదించగా కొంత కాలం డయాలసిస్ చేసిన పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆ మహిళకు జన్మనిచ్చిన తల్లి తన కిడ్నీని దానం చేసేందుకు అంగీకరించారని తెలిపారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆపరేషన్ అయిన అనంతరం ఒకటి రెండుసార్లు ఇన్ఫెక్షన్ రావడం, తగ్గపోవడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ఆమె తల్లిదండ్రులు అమ్మాయికి పెళ్ళి చేయొచ్చా అని వైద్యులను సంప్రదించారన్నారు. పరీక్షలు చేసిన వైద్యులు వివాహం చేసుకోవచ్చు ప్రెగ్నెన్సీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సమస్య ఎక్కువగా ఉంటుందని వైద్యులు పేర్కొన్నారన్నారు. వివాహమైన తరువాత మొదటి ప్రెగ్నెన్సీ రక్తపోటు సమస్య ఎక్కువగా ఉండటంతో తొలగించాల్సి వచ్చిందన్నారు. అనంతరం వైద్యుల సలహాలు తీసుకొని ప్రణాళికా బద్ధంగా 4వ నెల నుంచి గైనకాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ పర్యవేక్షణలో 9నెలల పాటు కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ తొమ్మిది నెలలలో వచ్చిన అనేక రకాల సమస్యలను అందరి వైద్యుల సహకారంతో అధిగమించడం జరిగిందన్నారు. నారాయణ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత మాట్లాడుతూ సాధారణంగా కిడ్నీ సమస్య ఉ ండడం వలన గర్భం దాల్చడమనేది కష్టమన్నారు. ఒకవేళ గర్భందాల్చినా ఎక్కువగా అబార్షన్ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. నెలలు నిండక ముందే డెలివరీ చేయాల్సి వస్తుందని, పుట్టిన బిడ్డ ఏదో ఒక లోపంతో పుట్టే అవకాశాలు ఉంటయాని తెలిపారు. పూర్తి నెలలు నిండిన తరువాత అనస్థీషియా బృందం సహకార ంతో విజయవంతంగా కాన్పు చేశామన్నారు. కార్యక్రమంలో నియోనెటాలజిస్ట్ డాక్టరు గోకుల్ కృష్ణన్, అనస్థీషియా వైద్యులు డాక్టరు చరణ్, డాక్టరు దీప్తి నారాయణ హాస్పిటల్ ఏజిఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పునరావాసం చూపించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్థానిక గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న పందుల పెంపకం దారులను ఖాళీ చేయించి వారిని జగనన్న కాలనీ చుట్టూ తిప్పడం దారుణమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం ప్రశ్నించారు. పట్టణంలోని పందుల పెంపకం దారుల నివేశిత స్థలాలపై మూడు రోజులుగా స్థానికంగా జరుగు తున్న వివాదం గురించి మంగళవారం సిపిఎం కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 30 సంవత్సరాలకు పైబడి పాములవాళ్లు పందులను పెంచుకుంటూ ఉన్నారన్నారు. కాలక్రమేణా వారు ఇంటి పనులు, ఇటుకబట్టీల పనులకు, చెక్క రిక్షాలు, సిమెంటు షాపులల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గత కొంతకాలంగా రాజకీయ పార్టీల నాయకులు వారిని తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటూ

మాట్లాడుతున్న ముత్యాల గురునాథం

వారిని పెడమార్గం పట్టించారని మండిపడ్డారు. వారిలో మార్పు తీసుకుని వచ్చి సమాజంలో మనుషులుగా జీవించేందుకు కృషి చేయాల్సిన ప్రభుత్వం ఆ వైపు ప్రయత్నించకుండా వారిని ఇక్కడ ఉన్న స్థానం నుంచి ఖాళీ చేయించి వేరే స్థలంలోకి మార్చాలనుకున్నప్పుడు మండల స్థాయి అధికారులు, అఖిల పక్షం రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించాలన్నారు. ముందుగా పందులు పెంపకం దారులు ఎంతమంది ఉన్నారో గుర్తించి వాళ్లలో ఆధార్, రేషన్ కార్డులు ఎంతమందికి ఉన్నాయో పరిశీలించి వారికి ఎన్ని ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకొని ప్రత్యేక స్థలం కేటాయించి అనంతరం వారిని ఇక్కడి నుంచి తరలిస్తే సమస్య ఉండేది కాదన్నారు. అలా కాకుండా అధికారులే సొంత నిర్ణయాలు తీసుకొని మూడు రోజులుగా వారిని పట్టణంలో పలు ప్రాంతాలు తిప్పడం అక్కడ స్థానికులు వారు అక్కడ నివసించేందుకు అంగీకరించకపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయన్నారు .స్థానికులు పందుల పెంపకం దారులు మా ఇళ్ల మధ్య నివసించేందుకు వస్తే మేము ఇక్కడ ఉండం అని రోడ్డెక్కారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి వారందరికీ ఒకే చోట స్థలం కేటాయించి అక్కడ ఉండేటట్లుగా చేయాలన్నారు. మూడు రోజులుగా వాళ్లు నివాసాలు కోల్పోయి గర్భిణులు, చిన్నపిల్లలను తీసుకొని పలు ప్రాంతాలు తిరగడం దారుణంగా ఉందన్నారు. వీలైన ంత త్వరగా వాళ్లకు న్యాయం జరగకపోతే వారి తరపున సిపిఎం ఉద్యమం చేసేందుకు సిద్ధమన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీ బాషా పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా చేయడానికే ఉల్లాస్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని 18 సంవత్సరాలు దాటిన సుమారు 20 వేల మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేయడానికి ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగా హన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఉల్లాస్ పై ఎంపీడీఓలు, ఏపీఎ ంలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్ర మాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యులుగా చేయడంలో ఎంపిడిఒలు, వయోజన విద్య ఎ పి ఒ లు

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

పూర్తి సహకారం అందించా లన్నారు .గ్రామాలలో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు,నైట్ వాచ్‌మెన్లు తదితరులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగసా వ్యామ్యంతో జిల్లాలోని నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ (ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ అవగాహన) వంటి ఇతర విభాగాలను కూడా అందించడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ కూడా తయారు చేశారన్నారు .ఇందుకోసం నవంబర్‌లో రెండు వారాల పాటు నిరక్షరాస్యుల వివరాల కోసం ప్రత్యేక సర్వే నిర్వహిం చాలన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, జిల్లాలోని అందరు ఎంపీడీఓలు డి ఆర్‌డిఎ ఎపిఎంలు పాల్గొన్నారు

వరిగొండలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ-బిట్ 1,2 గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్య క్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొనేందుకు రబీకి సమాయాత్తమయ్యే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు తెలియజేశారు. వ్యవసాయ సంచాలకులు ఏ .రాజకుమార్ కాలాను గుణంగా వేసుకోవాల్సిన వరి రకాలు బిపి టీ-5204, కెఎన్ఎం-1638, ఆర్.ఎ న్.ఆర్-15048 తెలిపారు. బీపిటీ- 5204 నవంబర్ 10వ తేదీ లోపల చల్లుకోవాలని, ఆర్ ఎన్ ఆర్ నవం బర్ 15 పైన చల్లుకోవాలని సూచించారు.ఆర్.ఎన్. ఆర్-15048 నవంబరు 15 వ తేదీ లోపల చల్లుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారిణి వి.వి.శిరీష రాణి రబీ,వరి నారుమడు ల యాజమాన్యం గురించి వివరించారు. మత్స్యశాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధం గురించి వివరించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ గురించి రైతులకు వివరించారు. రైతులకు ఏడిఏ రాజ్ కుమార్, వ్యవసాయాధికారి శిరీష రాణి సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చే శారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రసన్న, గ్రామ వ్యవసాయ సహాయ కులు జి.సుమంత్, ఏహెచ్. విజయ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బెదిరింపులు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు: ఇంటి పన్ను బకాయి ఉందని, 24గంటల్లోపు చెల్లించని పక్షంలో విద్యుత్తు, నీటి సరఫరా నిలిపివేస్తామంటూ అధికారులు ప్రజలను భయాందోళనలకు గురిచేయడం సరికాదని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజాను కలిసిన ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా సమస్యను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజ ేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సమస్యపై కమిషనర్, మంత్రి నారాయణ స్పందించి, పేద ప్రజల పరిస్థితిని అర్ధం చేసుకోని పన్ను చెల్లించే గడువు తేదిన పోడిగించాలన్నారు. పన్ను బకాయిని విడతల వారీగా చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ఉన్న కరెంట్ బిల్లు కట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటు తున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ శాఖ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిం దన్నారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి వాహనాల మధు, నాయకులు బాదుల్లా, రియాజ్, ఖాజా, మునీర్, ఖాదర్ పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు:

మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు ఇటీవల రీ సర్వేలో వచ్చిన భూమికి సంబంధించిన సమస్యలపై అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని.వీటిని ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కోవూరు తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. మండలంలోని పడుగుపాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో వారం రీ సర్వేకు సం బంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ గ్రామ సభకు వచ్చి రీ సర్వేకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్నా వాటిని అర్జీ రూపంలో అందజేస్తే వాటికి సంబంధించి నిశిత పరిశీలన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి తదితరులున్నారు.